**డిప్యూటీ సీఎం " K.Narayana swamy " గారి పత్రికా ప్రకటన**

**అమరావతి,**

**Date : 15.11.2021.**

# <u>పేదల పక్షపాతి మన ముఖ్య మంత్రి</u>

## <u>అధికారుల పనితీరు భేష్ :</u>

- ఆపరేషన్ పరివర్తన లో భాగంగా SEB మరియు Police Department వారు అద్భుతంగా పనిచేసి 2,228 ఎకరాలలో పండిస్తున్న గంజాయి మొక్కలను ద్వంసం చేశారు.
- గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ Y.S. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారం October 30 వ తేదీ నుండి ప్రత్యేక శ్రద్ధ వహించి ఆంధ్ర మరియు ఒరిస్సా బోర్డర్ లోని పరిసరాలలో ఉన్న 58 గ్రామాలలో ఆపరేషన్ పరివర్తన్ నిర్వహించి 626 కోట్ల రూపాయల విలువ గల గంజాయి మొక్కలను ద్వంసం చేయటం జరిగినది.
- మన్యం లోని కొన్ని గ్రామాలలోని ప్రజలు, అధికారుల కృషి వలన పరివర్తన చెంది స్వచ్ఛందముగా 277 ఎకరాలలో పండిస్తున్న గంజాయి మొక్కలను వారే స్వయముగా ద్వంసం చేశారు. వారికి నా అభినందనలు.
- మొత్తముగా 2,505 ఎకరాల విస్తీర్ణములోని గంజాయి పంటలను October 30 నుండి November 14 వరకు ద్వంసం చేయటము జరిగినది.
- ఇప్పటివరకు ఆంధ్ర మరియు ఒరిస్సా బోర్డర్ లోని పరిసరాలలో 5 మండలాలలో ఉన్న 58 గ్రామాలలో ఆపరేషన్ పరివర్తన్ నిర్వహించటం జరిగినది.

- SEB మరియు Police Department వారు కలిసి 153 Teams గా ఏర్పడి ఈ ఆపరేషన్ పరివర్తన లో పాల్గొనటం జరిగినది.

## వాణిజ్య పన్నుల శాఖ సిబ్బందికి ధన్యవాదములు :-

- నేను గత 2 సంవత్సరాలు పైగా వాణిజ్య పన్నుల శాఖ సఫలికృతంగా నిర్వహించటానికి దోహదపడిన అన్ని స్థాయిల లోని వాణిజ్య పన్నుల శాఖ అధికారులందరికీ నా ధన్యవాదములు. వాణిజ్య పన్నుల శాఖకి సొంత భవనాలు సమకురెందుకు అన్ని జిల్లాల్లో స్థలాలను సేకరించేందుకు కృషి చేశాను.
- కరోన మొదటి లాక్ డౌన్ మరియు రెండవ లాక్ డౌన్ లో కూడా వాణిజ్య పన్నుల అధికారులు బాగా పనిచేశారు.
- ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ గత ఆర్ధిక సంవత్సరములో దక్షిణ భారత దేశములో Revenue Collection లో మొదటి స్థానములో నిలిచినది.
- వాణిజ్య పరముగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము కంటే ముందున్న తెలంగాణ , కర్ణాటక , తమిళనాడు రాష్ట్రాన్ని దాటుకొని మొదటి స్థానములో నిలిచినది.
- గత ఆర్ధిక సంవత్సరంలో భారతదేశములోనే ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నులశాఖ తమ పని తీరు ద్వారా 4 వ స్థానములో నిలిచినది.

## పేదల పక్షపాతి మన జగనన్న:-

- గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ Y.S. జగన్మోహన్ రెడ్డి గారు నవరత్నాల పధకములు మరియు ఇతర సంక్షేమ పధకాల ద్వారా వెనుకబడిన వర్గాల ఆర్ధిక స్వావలంబన కోసం నేరుగా లబ్దిదారులకు నగదు బదిలీ అమలు చేస్తున్నారు.

- కరోన వలన రాష్ట్ర ప్రభుత్వ ఆర్ధిక పురోగాభివృద్ధి మందగించినా మన  ముఖ్యమంత్రి వర్యులు పేదల పక్షపాతి గా నిలిచి ఈ సంక్షేమ పథకములు అన్నియు పేదలకు అందిస్తున్నారు.
- ఇది సంక్షేమ పరిపాలన పట్ల శ్రీ Y.S.  జగన్మోహన్ రెడ్డి గారికి ఉన్న చిత్త శుద్ధి.

Sd/-

K. NARAYA SWAMY
Deputy Chief Minister & Minister for Excise
Govt of A.P